epaper.telanganachowrasta.com
www.telanganachowrasta.com

# తెలంగాణ చౌరస్తా

వాయిస్ ఆఫ్ డెమోక్రసీ

సంపుటి: 01
సంచిక:353

24 క్యారెట్లు 105,457.00 | కిలో వెండి 1,20,547.00 | chourastha Digitals

26.07.2026
ఆదివారం, హైదరాబాద్

## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

- ఆందోళనను విరమించిన సీజేపీ
- విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వం
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం



2లో



## 21 ఏండ్లకే యువత చట్టసభల్లోకి రావాలి

- అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపుతాం
- లోక్‌సభలో జెన్ జీ ..ఒక శాతం కంటే తక్కువే
- రాహుల్ మంత్రివర్గంలో వారికే విద్యా శాఖ
- జెన్ జీ పోరాటం ఆగొద్దు..ముందుకెళ్లాలి
- ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పిలుపు
- విద్యార్థులపై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

2లో

దేశంలోని యువతకు రాజీవ్‌గాంధీ 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు వయో పరిమితిని 21 ఏండ్లుగా నిర్ణయించారు. కానీ లోక్‌సభకు 25 ఏండ్లు, రాజ్యసభకు 30 ఏండ్లు దాటితేగానీ ఎన్నిక కావడం లేదు. చట్టసభల్లో జెన్ జీ గ్రూపు వాళ్లు ఒక్క శాతం కూడా లేరు. జర్మనీ, యూకే లాంటి దేశాల్లో 18 ఏండ్లకే ఎంపీలు, ప్రధానమంత్రులయ్యే అవకాశముంది. అలా మన దగ్గర ఎందుకు కావొద్దు. చట్టసభల్లో పోటీచేసే వయస్సును 21 ఏండ్లకు కుదిస్తూ ఆగస్టు మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానించి కేంద్రానికి పంపుతాం'



## కేంద్రం మెడలు వంచిన.. జెన్‌జీ

- యువోద్యమంతో దిగొచ్చిన మోడీ సర్కార్..
- దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేకపవనాలు
- కేంద్ర మంత్రులతో సీజేపీ నేతల చర్చలు సఫలం..
- డిమాండ్ల పరిష్కారానికి అంగీకారం
- ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన..
- విద్యార్థుల పోరాటస్ఫూర్తిని కొనియాడిన ప్రతిపక్షాలు..
- యువత సాధించిన విజయం...
- సోనమ్ వాంగ్‌చుక్
- ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలు


### కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

నీట్ ప్రశ్నాపత్రం లీక్, సీబీఎస్ఇ అవకతవకలకు జవాబుదారీతనం వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత 36 రోజులుగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ ) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి, యువత చేసిన ఉద్యమం విజయం సాధించింది. ఎట్టకేలకు కేంద్ర మంత్రి రాజీనామాతో పాటు సీజేపీ ప్రతిపాదించిన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించడంతో విద్యార్థి, యువత విజయ యాత్ర చేపట్టారు. జంతర్ మంతర్‌లో సంబరాలు మిన్నంటాయి. ఐక్య పోరాట నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. తమకు ఎదురే లేదనుకున్న అధికారపార్టీ నాయకులు... విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమానికి తలొగ్గక తప్పలేదు.



**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో: :** ఉగ్రవాదులకు సీజేపీ బీ టీం, సంఘ విద్రోహశక్తులంటూ విమర్శలు చేసిన నేతలే, ఉద్యమిస్తోన్న విద్యార్థులు, యువతే నిజమైన దేశభక్తులంటూ పరోక్షంగా అంగీకరించాల్సి వచ్చింది. ఇదొక చారిత్రాత్మక, ప్రజాస్వామ్య విజయమంటూ విద్యార్థి, యువజన సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ విజయం భవిష్యత్తుకు స్ఫూర్తి, విద్యార్థులలు, యువత సమిష్టి విజయమని ప్రతిపక్ష నేతలు అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు ఇతర డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తూ హామీ ఇవ్వడంతో ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది.విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, దేశంలోని విద్యార్థి, యువజనులు ఉద్యమించడంతో రాజీనామా చేశారు. సీజేపీ

|మిగతా 2 లో|



## నకిలీ డాక్యుమెంట్లకు అడ్డాగా కీసర

- గతంలో ఖాళీ స్థలాలకు నకిలీ డాక్యుమెంట్లు
- తాజాగా నకిలీ పత్రాలతో బ్యాంకులలో రుణాలు
- సబ్ రిజిస్ట్రార్ రహమాన్ సహకారంతో చెలరేగిన ముఠాలు
- డాక్యుమెంట్ రైటర్ల కీలక పాత్ర
- రూ.100 కోట్ల పైన విలువచేసే ప్లాట్లకు నకిలీ పత్రాలు..

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:** మేడ్చల్ జిల్లా కీసర నకిలీ డాక్యుమెంట్ ల తయారీకి అడ్డాగా మారింది. సబ్ రిజిస్ట్రార్ రహమాన్ సహకరించడం వల్ల ముఠాలు చెలరేగిపోయాయి. ఎస్ ఆర్ రహమాన్ ము ఠాలతో చేతులు కలిపి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు చేశారు. ఇప్పటివరకు ఖాళీ స్థలాలకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలాలు కబ్జా చేసిన వారిని అరెస్టు చేయగా, తాజాగా నకిలీ డాక్యుమెంట్లతో బ్యాంకులు, హౌసింగ్ రు ణ సంస్థలలో రుణాలు ఇప్పిస్తున్న ముఠా బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇందులో సూత్రధారులతో పాటు అప్పట్లో ఇక్కడ సబ్ రిజిస్టర్ గా పనిచేసిన రెహమాన్, డాక్యుమెంట్ రైటర్లు, సాక్షులపై

|మిగతా 5 లో|

## ఇగ మోడీ వంతే

- ప్రతి విద్యార్థికి అభినందనలు.
- మిమ్మల్ని చూసి గర్విస్తున్నాం
- విద్యార్థుల పోరాటానికి సెల్యూట్.
- వారికి ప్రధాని క్షమాపణ చెప్పాలి
- పోలీసుహింసపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది
- ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్తును యువతే కాపాడింది
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం
- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు



2లో



## విద్యార్థుల ప్రజాస్వామ్య విజయం

- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సీజేపీ హర్షం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా - జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు
- ప్రజాస్వామ్యం విజయమంటూ విపక్షాల స్పందన
- ఇది మోదీ మొండితనానికి పరాజయం
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ప్రజాస్వామ్యం, యువత విజయం
- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్

2లో

## బండికి సంజయ్‌కు బుద్ధిలేదు

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బుద్ధి లేదు.. ఆయన నోటికి హద్దులేదు' అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. నీట్ అవకతకలకు బాధ్యులను శిక్షించాలని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నిరసనకు దిగిన విద్యార్థులను బండి సంజయ్ దేశద్రోహులుగా చిత్రీకరించడం దుర్మార్గమని మండిపడ్డారు. '140 కోట్ల దేశ జనాభాలో సగం మంది టెర్రరిస్టులేనా? మీరు చెప్పిందే నిజమైతే 12 ఏండ్లుగా మోదీ ప్రభుత్వం ఏం చేస్తున్నది? యువత నిరాశ నిస్పృహలకు బీజేపీ కారణం కాదా?' అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు.

- ఆయన నోటికి హద్దులేదు
- యువతను దేశద్రోహులనడం దుర్మార్గం
- యువత ఆకాంక్షలు పాలకులు గుర్తించాలి
- మోదీకి భయపడే రేవంత్ ఢిల్లీకి వెళ్లలే
- ముట్టడిల పేరిట కాంగ్రెస్, బీజేపీ డ్రామా
- తెలంగాణకు కేసీఆరే నిజమైన కాపలాదారు
- ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి




**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:** ఆయన, ఆయన కుటుంబసభ్యుల తీరుతో రాష్ట్రంలో బీజేపీ పని ఖతమైందని తెలిపారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకోవాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం హైదరాబాద్ తెలంగాణభవన్‌లో రెండు డాక్యుమెంటరీలు, పాట సీడీని ఇతర నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత

|మిగతా 2 లో|

## సవతి కుమారుడితో అనైతిక బంధం

- వేరే పెళ్లికి తల్లి నో
- దూరం పెట్టడంతో హత్య
- సవతి కుమారుడితో అనైతిక బంధాన్ని పెట్టుకున్న తల్లి
- ఆ బంధానికి స్వస్తి పలికి వేరే పెళ్లి చేసుకుంటానన్న యువకుడు
- అతడిపై కక్షతో సుపారీ గ్యాంగ్ ద్వారా హత్య
- నిర్మల్ జిల్లాలో ఘటన
- నిందితులు అరెస్ట్... రిమాండ్ కు తరలింపు



**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:** ప్రతి ఇల్లు ఒక నందనవనం. తల్లిదండ్రులు బిడ్డల మధ్య ఉండే అమితమైన ప్రేమ తీగలా పెనవేసుకుని ఉంటుంది. జీవితానికి సరిపడా

|మిగతా 2 లో|

# 21 ఏండ్లకే యువత చట్టసభల్లోకి రావాలి

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

దేశంలోని యువతకు రాజీవ్‌గాంధీ 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు వయో పరిమితిని 21 ఏండ్లుగా నిర్ణయించారు. కానీ లోక్‌సభకు 25 ఏండ్లు, రాజ్యసభకు 30 ఏండ్లు దాటితేగానీ ఎన్నిక కావడం లేదు. చట్టసభల్లో జెన్ జీ గ్రూపు వాళ్లు ఒక్క శాతం కూడా లేరు. జర్మనీ, యూకే లాంటి దేశాల్లో 18 ఏండ్లకే ఎంపీలు, ప్రధానమంత్రులయ్యే అవకాశముంది. అలా మన దగ్గర ఎందుకు కావొద్దు. చట్టసభల్లో పోటీచేసే వయస్సును 21 ఏండ్లకు కుదిస్తూ ఆగస్టు మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానించి కేంద్రానికి పంపుతాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రాల లీక్ కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీఛార్జీకి నిరసనగా శనివారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి వేలాదిగా యువత తరలొచ్చింది. జెన్‌జీనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయంతోనే నూనుగు మీసాల యువకులు, సోదరీమణులు ఓటు హక్కు పొందగలిగారని చెప్పారు. పీవీనరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల్లో మేయర్లు, జడ్పీ చైర్మెన్ల వంటి పోస్టులకు ఎన్నికయ్యే వయస్సును 25 నుంచి 21 ఏండ్లకే తగ్గించారని ఆయన గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రధానమంత్రులు తీసుకున్న నిర్ణయంతోనే యువత 18 ఏండ్లకే ఓటు వేయగలుగుతున్నారనీ, 21 ఏండ్లకే స్థానిక సంస్థల్లో పదవులు సాధించగలుగుతున్నారని తెలిపారు. 21 ఏండ్లకే ఒక సోదరీమణి తిరువనంతపురం మేయర్‌గా ఎన్నిక కావడానికి నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అవకాశమే కారణమన్నారు. లోక్‌సభలో 543 మంది ఎంపీలుంటే 30 శాతంగా ఉన్న జెన్‌జీకి ఒక్క శాతం లోపే ప్రాతినిధ్యం ఉందన్నారు. వారి సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యున్నతమైన సివిల్ సర్వీసుకు 21 ఏండ్లకే ఎంపికయ్యే అవకాశం ఉందని చెబుతూ...21 ఏండ్లకే శ్రీలక్ష్మి, 22 ఏండ్లకే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్య ఐఏఎస్‌లుగా, 22 ఏండ్లకే ప్రస్తుత డీజీపీ సి.వి.ఆనంద్ ఐపీఎస్‌గా ఎంపికైన విషయాన్ని గుర్తు చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ కు ప్రదర్శనగా వెళ్లడం కాదు... రోడ్లపై నుంచి నేరుగా పార్లమెంట్‌లోకి వెళ్లేలా యువత ఉండాలన్నారు. 21 ఏండ్లకే లోక్‌సభకు పోటీ చేసే అవకాశముంటే సభలోనే జెన్ జీ గళాన్ని వినిపించే అవకాశముంటుందన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రభుత్వంలో విద్యా శాఖ జెన్ జీ నేతకు ఇస్తామనీ, దీనిపై రాహుల్ గాంధీని, ఇండియా కూటమి నేతలను ఒప్పిస్తానని హామీనిచ్చారు.

విద్యా, ఐటీ వంటి కీలకమైన శాఖలను 60, 70, 90 ఏండ్లవారికి కాకుండా 21 ఏండ్ల వారికే ఇవ్వాలనీ, తమకేం కావాలో వారికే తెలుసని అన్నారు. జెన్ జీ పోరాట పటిమను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రశంసించారు. వారు సాధించిన విజయాలను కాంగ్రెస్ పార్టీ ఖాతాలో రాసుకునే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. లాఠీలు, తూటాలకు తలవంచకుండా పోరాడి 56 అడుగుల ఛాతీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెడలు వంచి ధర్మేంద్ర ప్రధాన్‌తో వారు రాజీనామా చేయించగలిగారని కొనియాడారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పోరాటం ముగిసిపోలేదన్నారు. పరీక్ష పేపర్ల లీక్‌తో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యమం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులపై బనాయించిన కేసులను సోమవారం లోపు ఎత్తేయకపోతే పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ, ఖర్గేల నాయకత్వంలో కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, వల్లాల నవీన్ యాదవ్, శ్రీగణేష్, మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం మెడలు వంచిన..జెన్‌జీ

**తరువాయి భాగం**

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ, ఏఐఎస్ఎఫ్, తదితర విద్యార్థి సంఘాల నాయకత్వంలో జంతర్ మంతర్ వద్ద ప్రారంభమై, ఆ తరువాత దేశవ్యాప్తంగా విస్తరించిన ఉద్యమం, బీజేపీ రాజకీయ రక్షణ వలయాన్ని బద్దలు కొట్టి, కేంద్ర మంత్రి ప్రధాన్ చేత రాజీనామా చేయించింది. ఈనెల 20న సీజేపీ నిర్వహించిన పార్లమెంటరీ మార్చ్ తర్వాత కూడా ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామాను నివారించడానికి అన్ని ఎత్తుగడలూ వేసి విఫలమయ్యారు. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష కూడా ప్రభుత్వ వ్యతిరేక అలలను సృష్టించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయడానికి, పరీక్షల్లో మోసానికి పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించడానికి ఒక బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ, ఎన్‌టిఎలో కీలక అధికారులను తొలగించినప్పటికీ, విద్యార్థులు ప్రధాన్ రాజీనామాకే కట్టుబడి ఉన్నారు. పోలీసుల అణచివేతను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఒక కొత్త పోరాట గాథను లిఖించారు. "ఇది మొదటి విజయం. మనం ఇక్కడితో ఆగిపోము. ఇది కేవలం ఆరంభం మాత్రమే. గత 36 రోజులుగా ఇక్కడ కూర్చుని ఉన్న విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలందరికీ నేను వందనం చేస్తున్నాను" అని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు.

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

విద్యార్థి, యువజన ఉద్యమంలో కీలక డిమాండ్ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా. శనివారం కూడా సీజేపీ ఆ డిమాండ్‌ను పునరుద్ఘాటించింది. మధ్యాహ్నం లోగా ఆయన రాజీనామా చేయకపోతే, చర్చల వల్ల ఫలితమేమీ ఉండదని స్పష్టం చేసింది. దీంతో దేశవ్యాప్తంగా ఉవ్వెత్తున్న సాగుతున్న ఈ ఉద్యమానికి దిగొచ్చిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి తన రాజీనామా లేఖను పంపినట్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. లేఖ ద్వారా ఆయన పరీక్షల నిర్వహణ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, రాజీనామా నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను దేశ ప్రజలకు సుదీర్ఘంగా వివరించారు. తొలి రోజు నుంచే ఈ ఘటనకు తానే పూర్తి బాధ్యత వహించానని, పరీక్షల మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు పాడవకుండా చూసేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలు, గత 10 రోజులుగా దేశంలో నెలకొన్న పరిస్థితులపై ధర్మేంద్ర ప్రధాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి వాడుకోకూడదని, దేశ ఐక్యత దెబ్బతినకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రధాన్ రాజీనామా ప్రకటన వెలువడిన వెంటనే, జంతర్ మంతర్ వద్ద ఉన్న సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్‌ను అభిజిత్ దీప్కే ఆలింగనం చేసుకున్నారు. ఆదివారం నాడు ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా విజయ దినోత్సవ వేడుకలు నిర్వహించనుంది.

**చర్చలు సఫలం...ఆందోళన విరమణ**

సీజేపీ ప్రతిపాదించిన మూడు ప్రధాన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం, సీజే ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం శనివారం సాయంత్రం కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్, సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా మధ్య మూడో దశ చర్చలు జరిగాయి. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు మాట్లాడారు. సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా మాట్లాడుతూ 'ప్రభుత్వ ప్రతినిధులతో మూడు రౌండ్లు చర్చలు జరిపాం. మూడు ప్రధాన డిమాండ్లతలో మేము జంతర్ మంతర్ వద్ద గత కొన్ని రోజులుగా నిరసన చేపట్టాం. వీటిలో మొదటిది.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. నిరసనకారులు, సీజేపీ నేతలపై ఢిల్లీ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పోలీసులు పెట్టిన కేసులు, ఎఫ్ఐఆర్‌లను విరమించుకోవాలి. అంతేకాదు.. భవిష్యత్తులో నీట్ నిరసనకారులపై ఎలాంటి కేసులు పెట్టొద్దు. అలానే నీట్ పరీక్ష రద్దుతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం చెల్లించాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో మా మొదటి డిమాండ్ నెరవేరింది. మిగతా డిమాండ్లపై ప్రభుత్వం హామీ ఇచ్చారు' అని అన్నారు. సీజేపీ ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని అన్నారు. పరీక్షల సంస్కరణలకు సంబంధించి సీజేపీ ప్రతిపాదించిన ఐదు అంశాల అజెండాను ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఈ సంస్కరణలపై మరింత చర్చించేందుకు సీజేపీ ప్రతినిధులు ప్రభుత్వంతో సమావేశం అవుతారని చెప్పారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ "మీరు మా ముందు ఉంచిన డిమాండ్లపై, విద్యా వ్యవస్థలో సూచించిన సంస్కరణలపై మేము అధ్యయనం చేస్తాం. మీ పార్టీకి చెందిన మరికొందరు ప్రతినిధులతో కూడా చర్చలు జరుపుతాం. అలానే.. నష్టపరిహారంపై నిబంధనలకు లోబడి నిర్ణయం తీసుకుంటాం" అని పేర్కొన్నారు. యువత సాధించిన విజయంః సోనమ్ వాంగ్‌చుక్

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ హర్షం వ్యక్తం చేశారు. ఇది పట్టుదలతో యువత సాధించిన విజయమని పేర్కొన్నారు. జెన్‌జి, సీజేపీ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. 'ఇది ప్రజాస్వామ్యం సాధించిన విజయం. ఇది శాంతి, ఓర్పు, నిరంతర పట్టుదలల విజయం. దేశంలోని సీజేపీ, జెన్‌జీ యువతకు అభినందనలు. భయాన్ని వీడి దేశం నలుమూలల నుంచి పోరాటానికి కదలివచ్చిన పౌరులందరికీ ధన్యవాదాలు. ఇప్పటివరకు బాధ్యతాయుతమైన సమాధానం కోరాం. ఇకపై సంస్కరణల వైపు సాగుదాం' అని పేర్కొన్నారు



# సవతి కుమారుడితో అనైతిక బంధం

**తరువాయి భాగం**

నైతిక విలువలు, పాఠాలను ఆ బంధాలు నేర్పుతాయి. ఉన్నతంగా ఎలా ఎదగాలి? విజయాన్ని ఎలా అందుకోవాలి? ఇతరులకు ఆదర్శంగా ఎలా నిలబడాలో చెబుతాయి. అంతటి పవిత్రమైన బంధాన్ని కొందరు అపవిత్రం చేస్తున్నారు. మధురమైన తల్లీ కుమారుల బంధాన్ని పెడదోవ పట్టిస్తున్నారు. వావివరసలు మరచి అనైతిక బంధాన్ని ఏర్పరచుకుంటున్నారు. సభ్య సమాజం తలదించుకునే పనులు చేయడమే కాక, ఆ బంధంలో ఏదైనా తేడా వస్తే ప్రాణాలు తీసేందుకూ వెనకాడటం లేదు. ఇలాంటి ఓ ఘటనే నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది. వేరే పెళ్లి చేసుకుని వెళ్లిపోతాడనే కక్షతో కుమారుడిని సవతి తల్లి సుపారీ గ్యాంగ్తో దారుణంగా హత్య చేయించింది. శుక్రవారం ఎస్పీ జానకి షర్మిల తెలిపిన వివరాల ప్రకారం,

నిర్మల్ జిల్లాకు చెందిన ఆటో డ్రైవర్ అస్లాం ఖాన్ (28) తండ్రి 17 ఏళ్ల క్రితం అన్వరీ బేగం(41)ను రెండో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమార్తె ఉంది. అయితే గత కొంతకాలంగా అస్లాం ఖాన్, అన్వరీ బేగం ఎవరికీ తెలియకుండా చనువుగా మెలుగుతూ వస్తున్నారు. ఈ బంధానికి స్వస్తి పలికి, వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని అస్లాం ఖాన్ ఇటీవల నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని అన్వరీ బేగంతో పంచుకున్నాడు. అయితే ఆమె ఇందుకు ఒప్పుకోలేదు. పెళ్లి చేసుకోవద్దని, అవసరమైన ఆర్థిక సాయం తాను చేస్తుంటానని మభ్యపెట్టింది. అయినప్పటికీ అస్లాం ఖాన్ వినకపోవడంతో చంపేస్తానని బెదిరించింది. భయపడిన అస్లాం తన బాబాయ్కి విషయం చెప్పాడు. అలా కుటుంబ సభ్యులు, బంధువులకు విషయం తెలియడంతో గొడవలు జరిగాయి. దీంతో అస్లాం ఖాన్ నిర్మల్లోని వైఎస్సార్ కాలనీలో ఉంటున్న తన బాబాయ్ ఇంటికి మకాం మార్చాడు. అక్కడే ఉంటూ ఆటో నడుపుకుంటూ బతుకుతున్నాడు. ఇదిలా ఉండగా, తన బండారం బయటపడి పరువు పోయిందనే ఆగ్రహం, మరో పెళ్లి చేసుకొని వెళ్లిపోతాడని అస్లాం ఖాన్పై అన్వరీ బేగం కక్ష కట్టింది. ఎలాగైనా చంపేయాలని హత్యకు స్కెచ్ వేసింది. ఈ పని కోసం మహారాష్ట్రకు చెందిన ముఖీద్ అనే వ్యక్తితో రూ.6 లక్షలకు సుపారీ మాట్లాడి, రూ.50,000 అడ్వాన్స్ ఇచ్చింది.

తన సొంత తమ్ముడైన షేక్ మహ్మద్కు కూడా డబ్బు ఆశ చూపి ఈ కుట్రలో భాగస్వామిని చేసింది. అస్లాం ఫొటోలు, ఆటో నంబరు పంపి నిరంతరం అతని కదలికలను సుపారీ గ్యాంగ్కు చేరవేసేది. జులై 15న ఉదయం వైఎస్సార్ కాలనీ దగ్గరకు అస్లాంఖాన్ ఆటోలో ప్రయాణికులతో కలిసి వెళ్తున్నాడు. విషయం తెలుసుకున్న ముఖీద్, అఫ్రోజ్, సాయినాథ్ పవార్, షేక్ షాహిద్ ఎలియాస్ సల్మాన్లు కారులో అతడిని వెంబడించి అడ్డుకున్నారు. అస్లాం ఖాన్ను ఆటోలో నుంచి బయటకు లాగి కత్తులతో విచక్షణా రహితంగా పొడిచి అక్కడి నుంచి పరారయ్యారు. అస్లాం ఖాన్ను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు ప్రాణాలు కోల్పోయాడు. ఈ దారుణ హత్యపై ఎస్పీ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ప్రధాన కుట్రదారు అన్వరీ బేగంను 17న అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించింది. ఆమె తెలిపిన వివరాలతో ముఖీద్, షేక్ షాహిద్, అఫ్రోజ్, సాయినాథ్ పవార్, షేక్ మహ్మద్లను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు

# బండికి సంజయ్‌కు బుద్ధిలేదు

**తరువాయి భాగం**

ఆకాంక్షలను గుర్తించి వారి కోర్కెలను నెరవేర్చాలని, లేదంటే పాలక పార్టీలకు పుట్టగతుల్లేకుండా పోతాయని హెచ్చరించారు.

**మోదీకి భయపడే రేవంత్ ఢిల్లీకి వెళ్లలే..**

బడేభాయ్ మోదీకి భయపడే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లకుండా కొడంగల్‌లో ధర్నా పేరిట డ్రామాలాడారని ధ్వజమెత్తారు. 30 నెలల్లో 80 సార్లు ఢిల్లీకి వెళ్లి రికార్డు సృష్టించిన ముఖ్యమంత్రికి గాయపడ్డ రాహుల్‌ను పరామర్శించే తీరిక దొరకలేదా? అని ప్రశ్నించారు. దేశంలో అన్ని వ్యవస్థలతోపాటు న్యాయవ్యవస్థ కుప్పకూలడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. దేశ యువతను ఓ జడ్జి కాక్రోచ్‌లతో పోల్చారని, ఆ బొద్దింకలే నేడు కేంద్రంలోని నియంతృత్వ సర్కార్‌పై పోరాట పటిమను చూపాయని చెప్పారు. దేశ నిర్మాణానికి యువత సిద్ధంగా ఉన్నదని స్పష్టంచేశారు. జంతర్‌మంతర్‌లో ఆందోళనకు దిగిన విద్యార్థుల వద్దకు వెళ్లి కేంద్రాన్ని ఎండగట్టాల్సిన రాహుల్‌గాంధీ.. మోదీ ఇంటి ఎదుట నిరసన తెలుపడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

అందుకే పుట్టినరోజు వేడుకలకు కేటీఆర్ దూరం ఢిల్లీలో విద్యార్థులపై సర్కార్ సాగించిన దమనకాండకు నిరసనగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నారని జగదీశ్‌రెడ్డి వివరించారు. ఉద్యమకారుడిగా, పాలనాదక్షుడిగా, మానవతావాదిగా ప్రత్యేక గుర్తింపు పొందిన కేటీఆర్.. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఇగ మోడీ వంతే

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

నీట్‌జీ ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమని అన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. అలాగే విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలనీ, నిరసనల సందర్భంగా పోలీసు హింసపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సందేశం ద్వారా స్పందించారు. దేశవ్యాప్తంగా నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై ఆందోళనలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా భారత విద్యా వ్యవస్థను పునర్నిర్మించే దిశగా ఒక పెద్ద అడుగు. దేశవ్యాప్తంగా పోరాడిన ప్రతి విద్యార్థికి అభినందనలు. మిమ్మల్ని చూసి గర్విస్తున్నాం" అని ఆయన అన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని కాపాడింది విద్యార్థులే**

విద్యార్థుల పట్టుదల వల్లే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, అలాగే వారి భవిష్యత్తు రక్షించబడిందని రాహుల్ గాంధీ తెలిపారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌పై విద్యార్థులు నిర్వహించిన ఉద్యమం దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఒక డిమాండ్ నెరవేరి నప్పటికీ.. ఇంకా రెండు కీలక అంశాలు మిగిలి ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు. దేశ యువత పట్ల గౌరవం చూపుతూ ప్రధాని మోడీ విద్యార్థులకు బహిరం గంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఇతర వర్గాలు కూడా హక్కుల కోసం పోరాడాలి**

దేశంలోని రైతులు, కార్మికులు, పేదలు, అలాగే ప్రభుత్వం అణచివేస్తోందని భావిస్తున్న ఇతర వర్గాల ప్రజలు కూడా రాజ్యాంగబద్ధ మార్గంలో తమ హక్కుల కోసం పోరాడాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. "గౌరవం కోసం, హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా నిలబడటమే నిజమైన ధైర్యం" అని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందనీ, భయపడొద్దని అన్నారు.



# విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై శనివారం కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మధ్య జరిగిన చర్చలు ఎట్టకేలకు సఫలమయ్యాయి. సీజేపీ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విద్యార్థులపై పెట్టిన కేసులను క్రమంగా ఎత్తివేస్తామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. ఢిల్లీ, మిగతా రాష్ట్రాల్లో నమోదైన కేసులు ఎత్తివేస్తామని, భవిష్యత్తులోనూ ఎవరినీ కేసులతో వేధించబోమని స్పష్టం చేశారు. అలాగే, బాధిత కుటుంబాలకు పరిహారంపై చర్చించామని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పరీక్షల నిర్వహణ విషయంలో సీజేపీతో చర్చిస్తామని వెల్లడించారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో కేంద్రం, సీజేపీ మధ్య జరిగిన మూడో విడత చర్చల్లో కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్, సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా పాల్గొన్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం సమావేశ వివరాలను సంయుక్తంగా మీడియాకు వెల్లడించారు.

**'ఆందోళనకారులు తిరిగి ఇళ్లకు వెళ్లిపోండి'**

మరోవైపు, చర్చలు సఫలం కావడంతో ఆందోళన విరమిస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. కేంద్రం తమ డిమాండ్లు నెరవేరుస్తామని మంగళవారం నాటికి గ్యారంటీ ఇస్తామని ప్రకటించడంతో ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోశ్ రంకా ప్రకటించారు. మరోవైపు, తమ ఐదు సూత్రాల డిమాండ్ల పత్రాన్ని ప్రభుత్వానికి సీజేపీ ప్రతినిధులు సమర్పించారు. నాలుగు వారాల తర్వాత తదుపరి విడత చర్చలు జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సీజేపీ ప్రతినిధి అశుతోశ్ రాంకా మాట్లాడారు. "మేము నీట్ బాధితుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం డిమాండ్ చేశాం. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఇది కాకుండా విద్యా, పరీక్షా సంస్కరణల గురించి ప్రస్తావిస్తూ ఐదు సూత్రాల డిమాండ్ల పత్రాన్ని కూడా ప్రభుత్వం ముందు ఉంచాం. ఆ డిమాండ్ల పత్రం గురించి సుమారు నాలుగు వారాల్లో మేం ప్రభుత్వాన్ని మళ్లీ కలుస్తాం. డిమాండ్లకు అంగీకారం లభించింది కాబట్టి నిరసనకారులు వెంటనే తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని మేం కోరుతున్నాం" అని అశుతోశ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "కేవలం ఢిల్లీలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలన్నింటిలోనూ నిరసనకారులపై దాఖలైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలన్నది మా రెండో డిమాండ్. ప్రభుత్వం ఆ డిమాండ్‌ను కూడా అంగీకరించింది. అంతేకాకుండా, ఉపసంహరణ త్వరలోనే జరుగుతుంది. దాఖలైన అన్ని ఎఫ్ఐఆర్‌ల కాపీలను పంచుకుంటామని ప్రభుత్వం మాకు హామీ ఇచ్చింది. మాకు అందిన చివరి సమాచారం ప్రకారం, ఢిల్లీలో 15 నుంచి 20 ఎఫ్ఐఆర్‌లు దాఖలయ్యాయి. ఏది ఏమైనా ఉపసంహరణ త్వరలోనే జరుగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది" అని ఆయన పేర్కొన్నారు.

**'ప్రజల హక్కుల రక్షిణ భద్రతా దళాలపై ఉంది'**

ఇదిలా ఉండగా, ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనల గురించి తమకు తెలుసని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలపాలనుకునే వారిని ఎటువంటి వేధింపులు, అరెస్టులు లేదా గాయాల భయం లేకుండా అనుమతించడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఎక్కడైనా సరే, ప్రజల శాంతియుత నిరసన హక్కులను రక్షించాల్సిన బాధ్యత అక్కడి భద్రతా దళాలపై ఉందని పేర్కొన్నారు.

# విద్యార్థుల ప్రజాస్వామ్య విజయం

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై చేపట్టిన విద్యార్థుల ఆందోళనలతో దిగొచ్చిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. మరోవైపు ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) హర్షం వ్యక్తం చేసింది. ఇది విద్యార్థుల విజయమని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మేం దీన్ని సాధించాం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇదే మొదటి రాజీమానా. మనం భయపడకుండా, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే ఎవరి చేతనైనా రాజీనామా చేయించగలమనేదానికి ఇదే నిదర్శనం. శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. ఈ విషయాన్ని మహత్మ గాంధీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలితానిచ్చింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఇది విద్యార్థుల విజయం. ప్రజాస్వామ్యం అంటే ఇదే' అని దీప్కే అన్నారు. అయితే తమకు రాజకీయాలు అవసరం లేదని దీప్కే అన్నారు. తమ తీసుకొచ్చిన మూడు డిమాండ్లల్లో ఒకటి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనా చేశారని, మిగిలిన రెండు నెరవేరే వరకు వేచి చూస్తామని తెలిపారు. విద్యార్థులపై దాడి చేసిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలని, ఆత్మహత్య చేసుకున్న వారికి పరిహారం వచ్చే వరకు ఈ ఉద్యమం ఆగదని వెల్లడించారు. శనివారం సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దామని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.



**ఇది మోదీ మొండితనానికి పరాజయం : ఖర్గే**

మరోవైపు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామపై కాంగ్రెస్ కూడా స్పందించింది. ఇది ప్రజాస్వామ్య విజయమని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్లో పోస్ట్ చేశారు. విద్యా వ్యవస్థను సరిదిద్దడం కోసం విద్యార్థులు ధైర్యంగా పోరాడారని అన్నారు. ఇది సత్యం సాధించిన విజయమని, ప్రధాని మోదీ మొండితన ఎదుర్కొన్న పరాజయమని అన్నారు. ఇప్పుడు యువతకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిన వంతు వచ్చిందని, వారిపై లాఠీలు, దండాలు, పెల్లెట్ గన్లను ప్రయోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి బాధ్యత కూడా ఆయనదే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి రాజీమానాతో ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం నుంచి నిరవధికంగా తప్పించుకోలేమని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. విద్యా రంగంలో పారదర్శక సంస్కరణలు, సంస్థాగత బాధ్యత ఉండాలని పిలుపునిచ్చారు.

**ప్రజాస్వామ్యం, యువత విజయం : కేజ్రీవాల్**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమ్ ఆద్మీపార్టీ స్వాగతించింది. ఇది విద్యార్థులు, యువత, ప్రజాస్వామానికి లభించిన విజయమని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ప్రభుత్వం ప్రజల వాణిని వినాలని, పేపర్ లీక్‌లను నివారించడానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఎక్స్లో వీడియో పోస్ట్ చేశారు. యువత ఉద్యమం కారణంగానే మంత్రి రాజీనామాను ప్రభుత్వం అంగీకరించాల్సి వచ్చిందని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ ఉద్యమం ఇప్పుడు ఉద్యోగాల కల్పనకు కూడా విస్తరిస్తుందని, ప్రతి తప్పుకు జవాబుదారీతనం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత విజయం

- DCC కార్యదర్శి గాండ్ల మోహన్
- తప్పిదాలు చేసే ప్రతినిధులను ఉపసంహరించుకునేలా రీకాల్ చట్టం తీసుకురావాలి




**కమాన్‌పూర్ తెలంగాణ చౌరస్తా:**
ఇటీవల జరిగిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశంలోని యువత సాధించిన గొప్ప విజయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీట్ లీకేజీపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం పరీక్షను రద్దు చేసి చేతులు దులుపుకోవాలని చూసిందన్నారు. అయితే దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన ఆందోళనలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇవ్వడంతో పోరాటం మరింత ఉధృతమైందన్నారు. ప్రతిపక్షాలన్నీ విద్యార్థులకు అండగా నిలవడంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం, మంత్రి చేత రాజీనామా చేయించక తప్పలేదని తెలిపారు. ఈ పరిణామం భవిష్యత్తులో ప్రభుత్వాలు జవాబుదారీతనంతో పనిచేసేందుకు దోహదపడుతుందన్నారు.అలాగే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జమిలి ఎన్నికల కోసం చట్టం తెచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అలా కాకుండా ప్రజాప్రతినిధులు లేదా ప్రభుత్వాలు తప్పిదాలు చేసినప్పుడు వారిని వెనక్కి పిలిపించే రీకాల్ చట్టాన్ని రాజ్యాంగబద్ధంగా తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# డమ్మీలుగా మారిన ఎమ్మెల్యేలు

- వైరా నుంచి భద్రాచలం వరకూ ఆరుగురు ఎమ్మెల్యేల్లో తీవ్ర అసంతృప్తి
- ముగ్గురు మంత్రుల ఆధిపత్యంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆగ్రహం
- వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల ఎమ్మెల్యేల్లో తీవ్ర అసంతృప్తి



**తెలంగాణ చౌరస్తా, వైరా:**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ సొంత నియోజకవర్గాల్లోనే నిర్లక్ష్యానికి గురవుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ముగ్గురు మంత్రుల ఆధిపత్యం కారణంగా తమ మాటకు విలువ లేకుండా పోయిందని, చిన్నపాటి పరిపాలనా వ్యవహారాలకు సైతం మంత్రుల అనుమతి తప్పనిసరిగా మారిందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఈ అసంతృప్తికి కేంద్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, తమ నియోజకవర్గాల్లో కీలకమైన అధికారుల బదిలీలు, పోస్టింగుల విషయంలో సైతం ఎమ్మెల్యేల మాట చెల్లడం లేదు. కావాల్సిన ఎస్ఐ పోస్టింగ్ వేయించుకోవాలన్నా మంత్రుల ద్వారా ఫోన్లు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, స్థానిక అధికారులు నేరుగా తమ మాట వినడం లేదని ఎమ్మెల్యేలు వాపోతున్నట్లు సమాచారం. అభివృద్ధి పనుల కాంట్రాక్టుల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్లు స్థానిక ఎమ్మెల్యేలను పట్టించుకోకుండా నేరుగా మంత్రులతోనే డీల్స్ కుదుర్చుకుంటున్నారని, మంత్రులు సూచించిన వారికే పనులు దక్కుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో తమ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు కనీసం పనులు ఇప్పించలేని దుస్థితిలో పలువురు ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలిసింది. ఇసుక తవ్వకాల వ్యవహారంలోనూ మంత్రులే వాటాలు తీసుకుంటున్నారన్న అసంతృప్తి ఎమ్మెల్యేల్లో నెలకొన్నట్లు సమాచారం. మంత్రుల సొంత నియోజకవర్గాల్లో మాత్రమే అభివృద్ధి పనులు కేంద్రీకృతమవుతున్నాయని, తమ ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో, నియోజకవర్గాల్లోని కార్యకర్తలు సైతం ఎమ్మెల్యేలను కాకుండా నేరుగా మంత్రులనే కలిసి వినతిపత్రాలు ఇచ్చే పరిస్థితి ఏర్పడిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. "మా నియోజకవర్గాల్లోనే మా మాటకు విలువ లేకపోతే, మేము ప్రజాప్రతినిధులమా, డమ్మీలమా?" అని పలువురు ఎమ్మెల్యేలు అంతర్గత సమావేశాల్లో ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. రాబోయే రోజుల్లో ఈ అంశాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లే యోచనలో సదరు ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం. మంత్రుల ఆధిపత్యంపై అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, రానున్న రోజుల్లో పార్టీలో ఈ వ్యవహారం ఎలాంటి మలుపు తీసుకుంటుందో అన్నది ఆసక్తికరంగా మారింది.



## నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..

**కమాన్ పూర్ తెలంగాణ చౌరస్తా:**
పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామంలోని తీకుట్ల రాధ ఇంటి నుండి పోచమ్మ ఆలయం వరకు నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలకు రవాణా సౌకర్యం సులభతరం చేసేందుకు గ్రామం లో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నిధుల మంజూరులో అందిస్తున్న సహకారానికి ఈ సందర్భంగా గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లవి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
# పోరాటాల విజయం

- జక్కిడి శివచరణ్ రెడ్డి



**ఎల్ బినగర్,తెలంగాణ చౌరస్తా:**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం దేశవ్యాప్త విద్యార్థి,యువజన ఉద్యమాలకు లభించిన చారిత్రాత్మక విజయమని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు.మంత్రి రాజీనామా అనంతరం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్, జాతీయ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వినోద్ జాకర్, జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ రావులతో కలిసి శివచరణ్ రెడ్డి విజయ సంకేతం ప్రదర్శిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. దేశంలో విద్యార్థులు,యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్ఎస్‌యూఐ,యూత్ కాంగ్రెస్ నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని శివ చరణ్ రెడ్డి అన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- బీజేవైఎం డిమాండ్

**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా :**
రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) డిమాండ్ చేసింది. శనివారం పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, రాష్ట్ర ఫీజు రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ శరత్ చంద్ర, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి సుమారు రూ.15,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్‌తో పాటు బొడ్డుపల్లి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, మంతెన కృష్ణ, మామిడిశెట్టి రాకేష్, బొల్లం అనిల్, రాజకుమార్, కొమ్ము రాజేందర్, దిలీప్, మధుకరన్, శివసాయి, కుక్క అంజి, కట్ట రోహిత్, అంజి, అనిల్, శ్రీరామ్, కృష్ణ, వినోద్, ఆంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మోదీ అసమర్ధతతోనే పేపర్ లీక్‌లు

- మధుయాష్కి గౌడ్
- ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ
- విద్యార్థులకు,రాహుల్ గాంధీకి అండగా ఉంటామని వెల్లడి

**ఎల్ బినగర్,తెలంగాణ చౌరస్తా:**
కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అసమర్థత వల్లే దేశంలో వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా విద్యార్థుల పక్షాన పోరాడుతున్న రాహుల్ గాంధీ పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరును ఖండిస్తూ శనివారం ఎల్ బినగర్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.వనస్థలిపురం సుష్మ చౌరస్తా నుండి ఎల్బీనగర్‌లోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ..మోదీ హయాంలో ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగినా ఏ ఒక్కరికీ శిక్ష పడకపోవడం సిగ్గుచేటన్నారు. నీట్ లీకేజీ వల్ల 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడటమే కాకుండా మనస్తాపంతో కొందరు బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పేపర్ లీకేజీ వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని..ఆందోళన బాట పట్టిన విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి పోరాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్,సురేష్ యాదవ్,పృథ్వీ చౌదరి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## నాగార్జున పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం

**రామన్నపేట తెలంగాణ చౌరస్తా**
పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నాగార్జున పాఠశాల ఆధ్వర్యంలో లచ్చిరెడ్డిగూడెంలో శనివారం వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి పాఠశాల ఆవరణలో మరియు పరిసర ప్రాంతాల్లో పలు రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించాల్సిన బాధ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డా. ఎన్. నాగరాజు మాట్లాడుతూ, "చెట్లు భూమికి ఊపిరితిత్తులు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- డిఎల్పిఓ పార్థసారథి

**తెలంగాణ చౌరస్తా నడిగూడెం:**
గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోదాడ డివిజనల్ పంచాయతీ అధికారి పార్థసారథి అన్నారు. మండలంలోని నడిగూడెం, నారాయణపురం గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయతీలకు సంబంధించిన శానిటేషన్,ఇతర రికార్డులను పరిశీలించారు. నారాయణపురం గ్రామంలో నర్సరీలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం తీసుకోవాలని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు,పంచాయతీ కార్యదర్శులు యలక ఉమారాణి,ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ
# రెండో విడత విజయవంతం

- ఎంఈఓ బి. రాములు నాయక్

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా :**
నూతనకల్ మండలంలో ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం రెండో విడత శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి (ఎంఈఓ) బి. రాములు నాయక్ మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధిస్తూ, తరగతి వారీగా, సబ్జెక్టు వారీగా కనీస అభ్యాస సామర్థ్యాలను సాధించేలా కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే నూతనకల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో నూతనకల్ మండలాన్ని విద్యా రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా పుప్పాల వీరన్న, కొమిరిశెట్టి యాదగిరి, ఉప్పు నాగయ్య, శ్రీదేవి పాల్గొని వివిధ విద్యా అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా చెవిటి సూర్య జన్మదిన వేడుకలు

- అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చిన్నారులకు పలకల పంపిణీ

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా :**
నూతనకల్ మండలంలోని ఎర్రపహడ్ గ్రామానికి చెందిన యువ నాయకుడు చెవిటి సూర్య యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ, చెవిటి సూర్య యాదవ్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, జీవితంలో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పుట్టినరోజును సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్క సైదులు యాదవ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
# దేశయువత విజయం

**తెలంగాణ చౌరస్తా, సికింద్రాబాద్:**
కేంద్రమంత్రి రాజీనామా దేశ విద్యార్థులు, యువత విజయం గా భావిస్తున్నామని ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకుడు ఆజాద్ అన్నారు.శనివారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సమస్య పరిష్కారం కాలేదు క్షతగాతులైన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థులకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించే వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాట్లాడితే దేశోహులు కాదు అని గుర్తు చేశారు. ఎన్ఈపి 2020 ని రద్దు చేసి నీట్ ఎగ్జామ్ ను రాష్ట్రాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆజాద్, ఎస్ నాగేశ్వరావు, రాహుల్, శ్రీకాంత్, సైదులు, జంగయ్య , సత్య , వికాస్ , శరత్ నాయక్ , స్వాతి, దర్శన్ , సుమంత్ , నవీన్, యాదగిరి, నరేందర్, నగేష్ తో పాటుగా ఓయూ విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

- స్వామివారిని దర్శించుకున్న మంథని జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాడి





**కమాన్‌పూర్ తెలంగాణ చౌరస్తా:**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆదివరాహస్వామి దేవస్థానంలో వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ పవిత్రమైన రోజున స్వామివారిని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అపర్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, సింగరేణి జీఎం, పెద్దపల్లి కలెక్టరేట్ తహసీల్దార్లకు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు ముస్త్యాల దామోదర్, ఈఓ కాంతారెడ్డి, పాలకవర్గ సభ్యులు ఘనస్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అలాగే, భక్తులకు అన్న వితరణ చేసిన దాతలను, ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ శాలువాతో సన్మానించి పండితులచే వేద ఆశీర్వచనాలు అందజేశారు.



# కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శిస్తే సహించం

- ఎమ్మెల్యే సామెల్‌కు కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేదు
- 100 ఎకరాలు, ₹100 కోట్ల సంపాదనే ఆయన లక్ష్యం
- కోమటిరెడ్డి బ్రదర్స్ పై విమర్శలు మానుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ వల్లమల్ల జయకర్

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని, ఆయన లక్ష్యం ప్రజాసేవ కాదని, 100 ఎకరాల భూమి, ₹100 కోట్ల సంపాదనే అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లమల్ల జయకర్ తీవ్ర విమర్శలు చేశారు.శనివారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే సామెల్ రాజకీయ జీవితంలో సీపీఎం, టీడీపీ, బీఆర్ఎస్ పార్టీల్లో పనిచేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో బీజేపీని ఆశ్రయించారని, అక్కడ కూడా అవకాశం లేకపోవడంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ పొందారని పేర్కొన్నారు.ఆ సమయంలో కోమటిరెడ్డి సోదరుల సూచన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించారని, ఇప్పుడు వారినే నియోజకవర్గంలో అడుగుపెట్టవద్దని చెప్పడం ఆశ్చర్యకరమని విమర్శించారు. రాజగోపాల్ రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సొంత ఇల్లు ఉందని, ఎమ్మెల్యేను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం ఉంటే తరచూ వచ్చేవారని, కానీ ఆయన లక్ష్యం ప్రజాసేవ, అభివృద్ధి మాత్రమేనని అన్నారు.ఎమ్మెల్యే ఇప్పటివరకు సుమారు 80 ఎకరాల భూమి కూడబెట్టారని ఆరోపించిన జయకర్, కులాన్ని అడ్డుపెట్టుకుని మాట్లాడటం సరికాదని, ఒక్క కులం ఓట్లతో ఎవ్వరూ ఎమ్మెల్యేగా గెలవలేరని వ్యాఖ్యానించారు. ఇకపై కోమటిరెడ్డి బ్రదర్స్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ సీనియర్ నాయకులుగా సహించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ దళిత నాయకుడు దంతాల వెంకటయ్య మాట్లాడుతూ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతోనే సామెల్‌కు కాంగ్రెస్ టికెట్ లభించిందని, ఎన్నికల్లో ఆర్థికంగా, రాజకీయంగా పూర్తి సహకారం అందించి భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. అలాంటి నాయకులపైనే ఇప్పుడు విమర్శలు చేయడం తగదని సూచించారు.దళితుల పేరుతో రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే, పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, ఇతర అవకాశాల్లో దళితులకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఇతర వ్యవహారాల్లో కూడా పారదర్శకత లేదని విమర్శించారు.ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని కోమటిరెడ్డి బ్రదర్స్‌కు, కాంగ్రెస్ నాయకులకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరఫున గట్టిగా స్పందిస్తారని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ వల్లమల్ల జయకర్,మాజీ సర్పంచ్ బొబ్బిలి వెంకన్న మాజీ సర్పంచ్సీనియర్ లీడర్ దంతాల వెంకటయ్య,యువజన నాయకులు పాల్వాయి కార్తీక్ ,సీనియర్ లీడర్ మణికంటి రమేష్ ,ఎస్టీ సెల్ లీడర్ లౌద్య శ్రీధర్ ,మాజీ ఎంపీటీసీ మీసాల వెంకన్న,జిల కర భిక్షపతి,ఇతర సీనియర్ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొనారు




# యువత ఉద్యమానికి జేజేలు

- బాధిత కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం ఇవ్వాలి
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్
- చిల్పకుంట్ల ఉపసర్పంచ్ సామ సురేందర్ రెడ్డి

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా :**

దేశ విద్యార్థి యువత పోరాటానికి కేంద్రం తలొగ్గి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం చిల్పకుంట్ల గ్రామంలో విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ, లాఠీచార్జి కారణంగా మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే బేషరతుగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, చిల్పకుంట్ల ఉపసర్పంచ్ సామ సురేందర్ రెడ్డి, కట్ట నర్సిరెడ్డి, జటంగి బుచ్చయ్య, గునిగంటి వెంకన్న, బాణాల విజయ్ రెడ్డి, కూసు బాలకృష్ణ, సామ శ్యాంసుందర్ రెడ్డి, ఉప్పల పరమేశు, బోనగిరి శ్రీకాంత్, కూసు పరమేశు, బత్తుల తిరుమలేష్, తొట్ల హరీష్, బాణాల నర్సిరెడ్డి, ఉప్పల లచ్చయ్య, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# ప్రజలను చైతన్యపరిచిన మహాకవి దాశరథి

- ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్. రత్నమంజుల

**రామన్నపేట, తెలంగాణ చౌరస్తా**

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన కలంతో ప్రజల్లో నింపిన మహాకవి దాశరథి జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో "దాశరథి సాహిత్యం-సందేశం" అంశంపై విస్తృత ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్. రత్నమంజుల అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో దాశరథి తన రచనలతో ప్రజలను చైతన్యపరిచిన మహాకవిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.ప్రధాన వక్తగా పాల్గొన్న హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ మహమ్మద్ హసేన్ మాట్లాడుతూ.. దాశరథి తన జీవితాన్ని తెలంగాణ సమాజ శ్రేయస్సుకు అంకితం చేసిన మహనీయుడని అన్నారు. కవిత్వంతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపడమే కాకుండా, స్వయంగా తెలంగాణ విమోచన ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన పోరాట యోధుడని కొనియాడారు.కళాశాల తెలుగు శాఖాధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా మలుచుకుని అణగారిన, పీడిత ప్రజల హక్కుల కోసం పోరాడిన ప్రజాకవి దాశరథి అని అన్నారు. ఆయన సాహిత్యం నేటి తరానికి స్ఫూర్తినిస్తోందని, ప్రతి విద్యార్థి దాశరథి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. చిన్నబాబు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. లక్ష్మీ నీలిమ, అధ్యాపకులు అద్దంకి ఆంజనేయులు, డాక్టర్ జి. సునీత, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, జె. నరేశ్తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ విజయరమణ రావును కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు కి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హోదా కల్పించిన సందర్భంగా,కాల్వ శ్రీరాంపూర్ మండల నాయకులు ఎమ్మెల్యే నివాసం శివపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు విజయరమణ రావు కి మంత్రి హోదా లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,మండల అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత బలాన్ని ఇస్తుందని అభిప్రాయపడ్డారు.అనంతరం గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సర్పంచ్ ఎమ్మెల్యేతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, సింగల్ విండో చైర్మన్ చదువు రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ఏ.ఎం.సీ డైరెక్టర్లు దాగేటి రామచంద్రం, ఎనగంటి రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.డి.మునీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొన్నయిటెంకం శివరామకృష్ణ, వార్డ్ సభ్యులు కొంతం మధుకర్, దుస్స సదయ్య, పొట్టాల నర్సయ్య, జనగామ అన్వేష్, కానుగంటి రాజేందర్, డీలర్ సురేష్, సోన్నాయి టెంకం సాగర్, కల్వల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# సొంత ఖర్చులతో పండ్ల మొక్కలకు కొనుగోలు

- సుమారు 30000/- రూపాయల విలువ గల పండ్ల మొక్కల కొనుగోలు
- ఆదర్శంగా నిలుస్తున్న లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం

**కాల్వ శ్రీరాంపూర్,తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం సొంత ఖర్చులతో పండ్ల మొక్కలను మండలానికి ఆదర్శంగా నిలిచారు.గ్రామం నుండి నుండి నాంసానిపల్లెకు వెళ్ళు రోడ్డుకు ఇరువైపులా పండ్ల మొక్కలు నాటడం గురించి ఈ రోజు బీమరం (చెన్నూరు) వెళ్లి సుమారు 30000/ రూపాయల విలువ గల మామిడి,సపోట,పనస,పాల, మొక్కలు పూర్తి సొంత ఖర్చులతో సర్పంచ్ మ్యాకల లావణ్య జనార్ధన్ రెడ్డి 50, ఉప సర్పంచ్ జంగిలి తిరుపతి 50, వార్డు సభ్యులు కొండిల్ల అశోక్ 50, ఉమ్మారెడ్డి చంద్రకళ సమ్మిరెడ్డి 10, బోయిని పూల ఐలయ్య 10, పంచిక రజిత మల్లేష్ 10, నల్లకొండిల్ల సుజాత స్వామి 10, సొల్లేటి భూంరెడ్డి 10, కొండిల్ల లక్ష్మయ్య 10, పోతరవేన వీరేశం 10, బండ రాజు 10, కార్యదర్శి రాజిరెడ్డి 10, కొనుగోలు చేశారు.




# ఓయూలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో గిఫ్ట్ స్మైల్
- అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

**తెలంగాణ చౌరస్తా, సికింద్రాబాద్:**

బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని గిఫ్ట్ స్మైల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేయడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై విద్యార్థులకు స్వయంగా గొడుగులు,మెటీరియల్ ,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగారం ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం బీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కేటీఆర్ ఆశయాల సాధనలో భాగంగా విద్యార్థి లోకానికి మరింత మద్దతు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మేందర్ రెడ్డి,వలమల కృష్ణ, తొట్ల స్వామి, పడాల సతీష్, రఘురాం, జంగం అవినాష్, కోతి విజయ్, శివ వెంకటేష్ గౌడ్, యుగంధర్ రెడ్డి, శశిపాల్, నవీన్ గౌడ్, జంగయ్య, శ్రీకాంత్ గౌడ్ ,జిల్లా నాగయ్య ,పల్లయ్య, మిథున్, ప్రసాద్,రామకృష్ణ ,నాగేందర్ ,శ్రీకాంత్ ముదిరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకలవ్యుడు గురుదక్షిణకు ప్రతీక

- విధ్య ఏ ఒక్కరి సొత్తు కాదని నిరూపించాడు ఏకలవ్యుడు
- తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆదివాసి విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్ట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏకలవ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రక్షణ సేన పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ హాజరై ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ.... అదివాసి ఎరుకల జాతిలో నిషాద్ తెగలో జన్మించి అదే తెగకు నాయకత్వం వహించిన గొప్ప రాజు ఏకలవ్యుడు విలువిద్యలో మంచి నైపుణ్యం పొందాడు మహాభారత చరిత్ర ఏకలవ్యుడికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని,ఏకలవ్యుడు స్వాభిమానం,సంకల్పం ,గురుభక్తికి ప్రతీకగా నిలిచాడని,తన స్వయంకృషితో ఆత్మవిశ్వాసంతో విలువిద్యలో అపూర్వ నైపుణ్యాన్ని సాధించి నేటి యువతకు కూడా ఆదర్శంగా నిలిచాడని,ఏకలవ్యుడి జీవితం సమాజంలో సమాన అవకాశాలు అందరికీ రావాలని తను కృషి చేశాడని,ప్రతిభకు కులం,వర్గం,ఆర్థిక స్థితి అడ్డంకులు కాకూడదనే సందేశాన్ని ఆయన జీవితచరిత్ర చెబుతోందన్నారు. ప్రస్తుత సమాజంలో యువత ఏకలవ్యుడి ఆత్మవిశ్వాసం,క్రమ శిక్షణ,లక్ష్యసాధనను ఆదర్శంగా తీసుకొని విద్య,ఉపాధి,సామాజిక అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని,అలాగే ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ,నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వాలు కూడా కృషి చేయాలని,ఏకలవ్యుడి స్ఫూర్తితో ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని సమానత్వం,సామాజిక న్యాయం,విద్యా,ప్రజల హక్కుల పరిరక్షణకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కృషి చేస్తుందన్నారు.రాబోయే కాలంలో కవిత ముఖ్యమంత్రి అయితే తెలంగాణలోని ఆదివాసి ఎరుకల కులస్తులకు పెద్ద పీఠం వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి,బీసీ విభాగం అధ్యక్షులు శ్రీరాముల రమేష్, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమల్ల చైతన్య, ఆదివాసి విభాగం మహిళా నాయకురాలు కుతాడి రజిత, శివసారం రాజ్ కుమార్,ఎస్సీ విభాగం సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్,మడిపల్లి వినిత్, మ్యాక వినోద్,మహిళా విభాగం జిల్లా సీనియర్ నాయకురాలు జంగా అపర్ణ సాగర్,దాసరి శైలజ,పల్లె శారద,లింగంపల్లి శ్రీనివాస్, ఎండి రజి,నగునూరి రమేష్, సమీరా,కౌశిక్,సుమలత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా పింఛన్లు ఆలస్యం

- ఆసరా పెన్షన్ల కోసం పండుటాకుల ఎదురుచూపు
- ప్రతినెల చివర్లో లబ్ధిదారుల అకౌంట్లో జమవుతున్న వైనం.
- ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆసరా పెన్షన్లు లబ్ధిదారుల కు సరైన టైంలో అందడం లేదని ఆసరా పెన్షన్ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి 1వ తేదీన అందించవలసిన పెన్షన్లు నెలలో చివరి వారంలో అందించడం జరుగుతుందన్నారు.ఆసరా పింఛన్ల పైన ఆధారపడి బతుకుతున్న పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు.ప్రభుత్వం ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి సకాలంలో ఆసరా పింఛన్లు అందజేయాలని ప్రభుత్వాన్ని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.



# మంత్రి హోదా పొందిన విజయ రమణారావుకు సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గౌరవనీయులు చింతకుంట విజయరమణ రావు కి మంత్రి హోదా దక్కిన సందర్భంగా శనివారం మీర్జంపేట గ్రామ సర్పంచ్ పోశాల శైలజసదానందం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం విజయరమణ రావు కి పూల బొకే ఇచ్చి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉయ్యాల చంద్రయ్య గౌడ్, ఉయ్యాల రాజసాబ్ గౌడ్, పుల్లూరి అన్వితసాగర్, ఉల్లి రాజమణిరమేష్, గోపు హేమలతకుమార్ ,గొర్రె సుమలతఉదయ్ కుమార్, బండ మల్లారెడ్డి, నరేడ్ల శంకర్, కారోబార్ సిరికొండ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం

- కాంగ్రెస్ హయంలో నాణ్యమైన రెవెన్యూ సేవలు
- త్వరలో ఓదెలలో నూతన కోర్టు భవనం నిర్మాణం
- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా దశలవారీగా భూ పునఃసర్వే
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు






**ఓదెల, తెలంగాణ చౌరస్తా:** ఓదెల మండల కేంద్రంలో శనివారం రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రారంభించారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు ముందుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి జలసిరి పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఓదెల మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన 46 మంది లబ్ధిదారులకు 46,30,336 / లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు.ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన రెవెన్యూ సేవలు అందుతున్నాయన్నారు.జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ జిల్లా విద్యావ్యవస్థ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఇటీవలే గవర్నర్,ముఖ్యమంత్రితో అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అభినందించారు.కొద్ది నెలల క్రితం శ్రీరాంపూర్‌లో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించామని,నేడు ఓదెల తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఓదెలలో కోర్టు మంజూరైందని,త్వరలోనే నూతన కోర్టు భవన నిర్మాణాన్ని కూడా చేపడతామన్నారు.జిల్లాలో డబుల్ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పోత్కపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని తెలిపారు.గత ఏడాది శ్రీరాంపూర్,ఓదెల మండలాల టెయిల్ ఎండ్ ప్రాంతాలకు కూడా సాగునీరు అందించగలిగామని, గత సీజన్‌లో అధిక వర్షాలు కురిసిన సమయంలో రానున్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే అంచనా వేసి చెరువులను నింపాలని అధికారులకు సూచించామని,ఆ సమయంలో తీసుకున్న చర్యల వల్లే ప్రస్తుతం ఈ మండలాల్లో కొంత మేర నీరు అందుబాటులో ఉందన్నారు.ఇటీవల కురిసిన వర్షాలను చూసి నీటి సమస్య ఉండదనే అపోహాలో రైతులు ఉండవద్దని సూచించారు.ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో నాలుగు ఎకరాల్లో కందులు,మొక్కజొన్న, చిరుధాన్యాలు,పొద్దుతిరుగుడు, కూరగాయలు,ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేయవచ్చని వివరించారు. కందులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని,నాలుగు నెలల్లోనే పంట చేతికి వచ్చి క్వింటాల్‌కు సుమారు రూ.10 వేల వరకు ధర లభిస్తోందన్నారు.ఆగస్టు నెలలో నువ్వుల సాగు కూడా చేపట్టవచ్చని,వాటికి క్వింటాల్‌కు సుమారు రూ.9 వేల వరకు మార్కెట్ ధర లభిస్తోందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెద్దపల్లి జిల్లాకు వంద ఎకరాలకు కూడా సాగునీరు వచ్చే పరిస్థితి లేదన్నారు.కొందరు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు.ప్రతి రోజూ మంచి వర్షాలు కురవాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని,ప్రతి రైతు పరిస్థితులను అర్థం చేసుకుని జాగ్రత్తగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు. ప్రతి ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా అందిస్తున్నామని,ఇటీవల తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.వరి కొనుగోళ్లలో క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తోందని గుర్తు చేశారు.పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.గత రెండేళ్లలో ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.5.5 కోట్ల నిధులు వెచ్చించామని తెలిపారు.రూ.53 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి మరో రెండు నెలల్లో ప్రారంభానికి సిద్ధం కానుందని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు,తహసిల్దార్ వనజ,ఎం.పీ.డీ.వో అనిల్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు,పలు గ్రామాల సర్పంచ్లు,ఉపసర్పంచ్ లు మరియు మార్కెట్,సింగిల్ విండో చైర్మన్లు ,డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,కూర మల్ల రెడ్డి,అల్ల సుమన్ రెడ్డి ,చికట్ల మందయ్య,కంకిరెడ్డి సతీష్,రెడ్డి రజింకాంత్, చింతరెడ్డి విజేందర్ రెడ్డి, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, నాగపూరి రవి, పుప్పాల శెంకర్,పడ్లలా రాజు,కంకణాల భాస్కర్ రెడ్డి,ఊరగొండ వినయ్ చొప్పరి రాజయ్య చిట్ల రాము, ఆవుల ప్రసాద్, మంగ శ్రీనివాస్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్,బోధకుంట శెంకర్,కంకయ్య, నిమ్మ నాయక్, చింతమ స్వామి,నోముల సాగర్ గట్టు, ఐలయ్య యాదవ్, రాకేష్ సంతోష్, వీరయ్య, వెంకన్న, అరుణ్,రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.







# ప్రైవేటు అధ్యాపకులను ఉద్యమకారులుగా గుర్తించాలి

- తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన అధ్యాపకులు
- టీజీపీఎల్ఏ రాష్ట్ర చైర్మన్ పులి శ్రీనివాస్ గౌడ్


**హనుమకొండ, తెలంగాణ చౌరస్తా:** తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ ( టి జి పి ఎల్ ఏ ) ఆధ్వర్యంలో హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టి జి పి ఎల్ ఏ రాష్ట్ర చైర్మన్ పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో టి ఎల్ ఎఫ్, టి జి పి ఎల్ ఏ సంఘాల ద్వారా వేలాది మంది ప్రైవేటు అధ్యాపకులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని,ఉద్యమ సమయంలో ఉద్యోగ అవకాశాలు లేకపోవడం,ప్రభుత్వ నియామకాలు నిలిచిపోవడం,ఉద్యమ కేసులు ఎదుర్కోవడం,వయోపరిమితి పెరగడం వంటి కారణాలతో అనేక మంది తమ ఉద్యోగాలను కోల్పోయారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యల్లో భాగంగా ప్రైవేటు అధ్యాపకులను కూడా ఉద్యమకారులుగా గుర్తించి, వారికి నెలకు రూ.25,000 పెన్షన్, 250 గజాల స్థలం, ఇల్లు, హెల్త్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు.ఇందుకోసం ఉద్యమకారుల కమిటీకి సమగ్ర నివేదికతో పాటు అర్హుల జాబితాను సమర్పించనున్నట్లు తెలిపారు. భీమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాలకు న్యాయం జరిగినప్పటికీ,ప్రైవేటు విద్యాసంస్థలు,ప్రైవేటు అధ్యాపకులకు మాత్రం న్యాయం జరగలేదన్నారు. గొల్లపెల్లి చిరంజీవి,గూడూరు సతీష్ కుమార్ లు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ప్రైవేటు విద్యాసంస్థలు,ప్రైవేటు అధ్యాపకులు,విద్యార్థులు విశేషంగా పాల్గొన్నప్పటికీ,గత ప్రభుత్వంలో వారికి ఎలాంటి ప్రయోజనాలు అందలేదని,కనీసం ఈ ప్రభుత్వం అయినా వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కే.శ్రీనివాస్,ఎన్. మనోరంజన్ రెడ్డి,సిరంగి సుమన్ కుమార్,బోడ సురేష్ నాయక్, కోడూరు మహేందర్,ఏరుకొండ శ్రీనాథ్,ముత్యాల యుగంధర్, బి.ప్రభాకర్,ఎస్.రాజేంద్ర ప్రసాద్,ఆర్.తిరుపతి,పి.శ్రీనివాస్,ఈ.విజయ్ కుమార్, టి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజినామా పోరాటాల ఫలితమే

- విద్యార్థులు,వామపక్ష విద్యార్థి సంఘాలు
- జన్ జీ కీ విప్లవ జేజేలు

**హనుమకొండ, తెలంగాణ చౌరస్తా:** గత నెల రోజులుగా దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ తో పాటు దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థి యువజన పోరాటాలతో నీట్ పేపర్ లీకేజి,అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజినామా డిమాండ్,గత పన్నెండ్లుగా దేశంలో బిజెపి నరేంద్ర మోడీ అమిత్ షా లు అవలంబించిన ఫాసిస్టు విధానాలకు పెద్ద దెబ్బ అని ఏఐ ఎఫ్ డి ఎస్, ఏఐఎస్బి, పి డి ఎస్, ఏఐడిఎస్వో,పి డి ఎస్ యు హన్మకొండ జిల్లా కమిటీలు స్పష్టం చేస్తుందన్నారు.కాకతీయ యూనివర్సిటీ ఫస్ట్ గేట్ వద్ద స్వీట్ పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కార్యదర్శి హకీమ్ నవీద్,ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున,పి డా ఎస్ యు జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్,ఏ ఐ డి ఎస్ వో జిల్లా కార్యదర్శి కె వెంకటేష్ లు మాట్లాడుతూ...విద్యార్థి యువజనలు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళనతో పాటు దేశ వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ తో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల విజయమని జన్ జీ కి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు.గత నెల రోజులుగా పర్యావరణ వేత్త సోనం వాంగ్ చుక్ చేపట్టిన న్యాయమైన దీక్ష,ఆందోళన పోరాట కార్యక్రమం ,కాక్రోచ్ జనతా పార్టీ నేత అభిజిత్ దీప్కే ఆయన బృందం,వామ పక్ష విద్యార్థి యువజన సంఘాలు రాజీలేని ఉద్యమం పెద్ద దిక్సూచి గా నిలుస్తుందన్నారు.విద్యా శాఖ మంత్రి రాజినామా తోనే సమస్య పరిష్కారం కాదు అని,నీట్ పేపర్ లీకేజీ తో మరణించిన 21 మంది విద్యార్థి కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి అని,పోరాటం లో పెట్టిన అన్ని కేసులు ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై నల్ల చట్టాలను ఉపయోగించకుండా నల్ల చట్టాలను ఎత్తి వేయాలని,ఈ రాజీలేని ఉద్యమంలో పోరాటం లో మిలిటెంట్ గా పోరాడిన యువతపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,దేశ విద్యారంగ దశ దిశకు దిత్యుబ్ గా నిలిచే ఈ పోరాటానికి అలాగే పోరాటాన్ని బలపరిచిన ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు మరియు సమరశీల పాత్ర నిర్వహించిన ప్రతి ఒక్కరికీ వామపక్ష విద్యార్థి సంఘాల కమిటీ లు ధన్యవాదాలు తెలియచేస్తుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐడిఎస్వో జిల్లా ఉపాధ్యక్షులు మధు, పి డి ఎస్ యు నాయకులు అనిల్ సద్దాం హుస్సేన్,ఏ ఐ ఎస్ బి నాయకులు తాజ్ ఉద్దీన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.







# 'ప్రియదర్శిని' లో సైబర్ భద్రత పట్ల అవగాహన వర్క్ షాప్




**ఖమ్మం, తెలంగాణ చౌరస్తా:** ప్రియదర్శిని మహిళా స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులకు సైబర్ భద్రతపై ఒక రోజు వర్క్ షాప్ పై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ... కళాశాల పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ఆధునిక నైపుణ్యాలను అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని,ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి,వృత్తిపరమైన ప్రగతికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.బత్తుల గోపాల్ మాట్లాడుతూ....ఇంజినీరింగ్ విద్య అనేది కేవలం సిలబస్‌కే పరిమితం కాకుండా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు,పరిశోధనా దృక్పథం,ఆవిష్కరణ సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.సైబర్ భద్రత అనేది నేటి ప్రపంచంలో ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి అత్యంత కీలకమైన అంశం.డిజిటల్ వ్యవస్థలు, క్లౌడ్ కంప్యూటింగ్,కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆధారిత సేవలు విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమైందని ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు సైబర్ దాడుల స్వభావం,వాటి నివారణ, డేటా రక్షణ, నెట్‌వర్క్ భద్రత, క్లౌడ్ సెక్యూరిటీ, సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని పొందారని తెలిపారు.ముఖ్య వక్త రాజేష్ పాకలపాటి మాట్లాడుతూ....సైబర్ భద్రత అనేది కేవలం కంప్యూటర్ వ్యవస్థలను రక్షించే సాంకేతిక అంశం మాత్రమే కాకుండా,ప్రతి వ్యక్తి, ప్రతి సంస్థ మరియు దేశ భద్రతకు సంబంధించిన బాధ్యత కూడా, ప్రస్తుతం ఫిషింగ్, ర్యాన్సమ్‌వేర్,డేటా చోరీ, సోషల్ ఇంజినీరింగ్ వంటి సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు బలమైన పాస్‌వర్డ్‌ల వినియోగం, మల్టీఫ్యాక్టర్ ఆథెంటికేషన్, వ్యక్తిగత సమాచార గోప్యత, సురక్షిత ఆన్‌లైన్ ప్రవర్తన వంటి అంశాలను అలవర్చుకోవాలని తెలిపారు.క్లౌడ్ సెక్యూరిటీ,దేవ్ సెక్ ఒప్స్, సెక్యూర్ ఎస్డిఎల్సి,అప్లికేషన్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్,సెక్యూరిటీ అనలిస్టు, పెనిట్రేషన్ టెస్టింగ్, డిజిటల్ ఫోరెన్సిక్స్,జిఆర్సి,ఎస్ఓసి,అనలిస్టు వంటి రంగాల్లో దేశీయ,అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వివరించారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ.... విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఇటువంటి వర్క్‌షాప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని,పాఠ్యాంశాలతో పాటు ప్రస్తుత సాంకేతిక ధోరణులు,పరిశ్రమ నిపుణుల అనుభవాలు,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థుల కెరీర్‌కు బలమైన పునాది వేస్తాయని,సైబర్ భద్రత రంగంలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రపంచ స్థాయి నిపుణులుగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నకిలీ డాక్యుమెంట్లకు అడ్డాగా కీసర

**తరువాయి భాగం**

కేసులు నమోదయ్యా యి.

ప్రధాన నిందితుడు వల్లభనేని శ్రీనివాసరావు సూత్రధారి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని గుర్తించి వారి పేరు మీద నకిలీ డాక్యుమెంట్ తయారు చేసి బ్యాంకులు, హౌ సింగ్ ఫైనాన్స్ ల నుంచి రుణాలు ఇప్పించా డు. తొమ్మిది గృహాలపై రూ.4.11 కోట్లు రు ణం ఇప్పించాడు. ఇందులో మొత్తం 29 మంది నిందితులుగా పోలీసులు గుర్తించగా, 9 మందిని అరెస్టు చేశారు. 21 మంది పరారీలో ఉన్నారు. సబ్ రిజిస్టర్ రెహమాన్ సహకరించడంతో ఈయనను ఏ 9 నిందితుడిగా చేర్చారు. రుణ గ్రహీతలు మొదట్లో ఈఎంఐ చెల్లించి తర్వాత చెల్లించకపోవడంతో బ్యాం కు అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులకు స్పందన రాకపోవడంతో అనుమానం వచ్చి డాక్యుమెంట్లు పరిశీలించగా నకిలీవని తేలింది.

కీసర సబ్ రిజిస్టార్ గా రెహమాన్ 2016 నుంచి 8 సంవత్సరాలు పనిచేశారు. ఆయన పని చేసిన హయాంలోనే నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేశారు. రుణాలు తీసుకోవడానికి సహకరించడమే గాక ఖాళీ స్థలాలకు నకిలీ డాక్యుమెంట్ సృష్టించగా వాటిని రిజిస్ట్రేషన్ చేశారు. రెండు నెలల క్రితం పోలీసు లు జరిపిన విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 20 కి పైగా నకిలీ డాక్యుమెంట్ కేసులు నమోదయ్యాయి.

కీసర ప్రాంతంలో రూ.100 కోట్ల పైన విలువ చేసే ఆస్తులకు నకిలీ పత్రాలు సృష్టించినట్లు పోలీసుల విచారణలో తేలింది. పదికిపైన ముఠాలు పనిచేశాయి. వీరితో రహమాన్ కుమ్మక్కయ్యారు. నకిలీ పత్రాల కేసులో పోలీసులు 84 మందిని అరెస్టు చేశారు. మరికొందరు పరారీలో ఉన్నారు. మరిన్ని కేసులు బయటపడే అవకాశం ఉంది. పోలీసులు నకిలీ పత్రాలతో రుణాలు తీసుకున్న కేసులో, అక్రమ రిజిస్ట్రేషన్ల కేసులో నిందితులందరినీ అరెస్టు చేయాలని ప్రజలు కోరుతున్నారు.